HICON SERIES

CLASS 3 TERM-1

# తెలుగు భారతి

## LESSON 8






CLICK HERE TO ACTIVATE

LESSON

# 8. తపాలా కార్యాలయము (పోస్టాఫీసు)

ప్రజల అవసరములను తీర్చి వారికిగల అసౌకర్యములను తొలగించుటకై ప్రభుత్వము అనేక సంస్థలను నెలకొల్పినది. అట్టి సంస్థలలో తపాలా కార్యాలయము ఒకటి.

ప్రతిమనిషికి వేరు వేరు ఊళ్లలో బంధువులు, స్నేహితులు ఉంటారు. వారు అప్పుడప్పుడు ఒకరి క్షేమమును ఒకరు తెలిసికోవాలనుకొంటారు. అందుకు వీలైనట్లు ప్రభుత్వము ప్రతి పెద్ద ఊరులో తపాలాకార్యాలయము నెలకొల్పినది.

పోస్టాఫీసులో కార్డులు, కవర్లు, పోస్టు స్టాంపులు మొదలగునవి అమ్ముతారు. పొదుపుఖాతా ("సేవింగ్సు ఎకౌంట్") ఉండును. దానిలో మనము డబ్బు దాచుకొని అవసరమైనప్పుడు తిరిగి తీసుకొనవచ్చును.

మనము ఇతర గ్రామములలో ఉన్న ఎవరికైనను ఒక విషయము తెలియజేయవలసి వచ్చినప్పుడు పోస్టాఫీసులో అమ్ము కార్డును తెచ్చుకొనవలెను. దానిలో ఖాళీగా ఉన్న భాగములో వారికి తెలుపవలసిన విషయము వ్రాసి వెనుకవైపు కుడిప్రక్కనున్న రూళ్లపై, ఆ ఉత్తరము ఎవరికి అందజేయవలెనో వారి పేరు, వీధి పేరు, ఊరు, జిల్లాపేరు వ్రాయవలెను. తరువాత ఆ కార్డును పోస్టాఫీసువారు ముఖ్యవీధులలో ఉంచు ఎరుపురంగు డబ్బాలో వేయాలి.

ఇట్లు మనం ఎర్ర డబ్బాలో వేసిన ఉత్తరములను పోస్టు ఆఫీసువారు తీసి, ముద్రవేసి మనం పంపవలసిన ఊరిలో ఉన్న పోస్టాఫీసునకు రైలులోగాని, మెయిల్ బస్సులో గాని పంపుతారు, అక్కడికి చేరిన ఉత్తరముల మీద ఆ ఊరి పోస్టాఫీసు ముద్రవేసి, పోస్టు బంట్రోతు ద్వారా మనము అందించమని కోరిన చిరునామాదారునకు అందజేస్తారు.



ఇతర ఊళ్లలో ఉన్నవారికి పోస్టు ద్వారా ఉత్తరములు మాత్రమే కాక డబ్బు, మందులు, పుస్తకములు మొదలగునవి కూడా పంపవచ్చును. డబ్బు పంపు పద్ధతిని 'మని ఆర్డరు చేయుట' అని, మందులను మొదలగు వస్తువులు పంపు పద్ధతిని "పార్సెలు చేయుట" అని, పుస్తకములు పంపు పద్ధతిని "బుక్ పోస్టు" అని అంటారు.

ఈ ఆధునిక కాలంలో పలు సౌకర్యములు అందుబాటులోనికి వచ్చినా ఈ పోస్టాఫీసులు ద్వారా మన కేంద్రప్రభుత్వము ప్రజలకు చాలా సేవలను అందించుచున్నది.




I. అర్థాలు :

| | | | | | |
|---|---|---|---|---|---|
| అసౌకర్యములు | = | ఇబ్బందులు | తొలగించు | = | పోగొట్టు |
| సంస్థ | = | కార్యాలయం | రూళ్లు | = | గీతలు |
| బంట్రోతు | = | నౌకరు | | | |

II. ఈ క్రింది ప్రశ్నలకు జవాబులు వ్రాయండి.

1. పోస్టు ఆఫీసులో ఏమి ఉండును ?
2. సేవింగ్స్ బ్యాంకు ఎందుకు ఉపయోగపడును ?
3. చిరునామాదారునకు ఉత్తరములు ఎవరి ద్వారా అందజేస్తారు ?
4. డబ్బు పంపు పద్ధతిని ఏమంటారు ?

III. క్రింది ఖాళీలను పూరించండి.

1. పోస్టాఫీసులో ____________________ మొదలగునవి అమ్ముదురు.
2. పుస్తకములను ____________________ పద్ధతిలో పంపవచ్చును.
3. ముఖ్యవీధులలో ఉంచు ____________________ డబ్బాలో వేయాలి.

IV. వ్యతిరేకపదాలు :

| | | | | | |
|---|---|---|---|---|---|
| అవసరము | × | అనవసరము | సౌకర్యము | × | అసౌకర్యము |
| అమ్ము | × | కొను | దాచుకొను | × | ఖర్చుచేయు |

V. ఈ క్రింది వాక్యములు చదివి తప్పైన వాటికి ( × ) గుర్తులు, ఒప్పైన వాటికి ( ✓ ) గుర్తును ప్రక్కన గల కుండలీకరణములో ఉంచుము.

1. ప్రతిచిన్న గ్రామములో తపాలా కార్యాలయము నెలకొల్పబడినది ( )
2. కార్డులు, కవరులు, పోస్టుస్టాంపులు తపాలా కార్యాలయంలో అమ్ముతారు ( )
3. సేవింగ్స్ బ్యాంకులో డబ్బు దాచుకొనవచ్చును ( )
4. మందులు మున్నగువానిని పంపు పద్ధతిని మనిఆర్డరు చేయుట అని అంటారు ( )

# వ్యాకరణము

హల్లులు 37 అవి

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| క | ఖ | గ | ఘ | ఙ | | |
| చ | ౘ | ఛ | జ | ౙ | ఝ | ఞ |
| ట | ఠ | డ | ఢ | ణ | | |
| త | థ | ద | ధ | న | | |
| ప | ఫ | బ | భ | మ | | |
| య | ర | ల | వ | | | |
| శ | ష | స | | | | |
| హ | ళ | క్ష | ఱ | | | |

హల్లులను ప్రాణులు అని వ్యంజనములు అని కూడా అంటారు

## VI. జతపరచండి.

1. సేవింగ్స్ బ్యాంకు ( ) (క) డబ్బు పంపునది
2. పోస్టాఫీసు ( ) (గ) ఉత్తరములు అమ్ముస్థలం
3. చిరునామాదారు ( ) (చ) డబ్బు దాచునది
4. మనియార్డరు ( ) (జ) ఉత్తరములు అందుకొనువాడు

## VII. చిత్రంలోని పదాలను ఉపయోగించి వాక్యాలు రాయండి.

ఉదా : నదినీరు త్రాగుటకు ఉపయోగిస్తారు.

1.

2.

3.

4.

